క్లుప్తంగా

రోడ్డు పనులు ప్రారంభం

బాసర: మండలకేంద్రంలోని శారదనగర్ ప్రాథమిక పాఠశాల (తెలుగు మీడియం) నుంచి వాజిద్ ఇంటి వరకు 150 మీటర్ల మేర రూ.5 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేశారు. షేక్ఇక్రమ్ మహమ్మద్ హుజూర్, హైమద్, ఫరూక్, సయ్యద్ అమీర్, ఫహేద్ హుజుర్, ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం



సీమంతంలో పాల్గొన్న సిబ్బంది

ఖానాపూర్: ఐసీడీఎస్ పోషణ పక్షోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని తర్లపాడ్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. ఏఎన్ఎం స్వాతి, అంగన్వాడీ టీచర్ సుకన్య, హెల్త్ అసిస్టెంట్ రాజేశ్వర్, హెచ్ఎం మురళి, అరుణ, సౌజన్య, తదితరులు ఉన్నారు.

ఎస్సైని కలిసిన నాయకులు



ఎస్సైని సన్మానిస్తున్న నాయకులు

లక్ష్మణచాంద: మండలానికి వచ్చిన నూతన ఎస్సై మాలిక్ రెహమాన్‌ను శనివారం డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఇందులో అల్లోల సురేందర్ రెడ్డి, రాజేశ్వర్, రమణ, భూమన్న, భూమేశ్ తదితరులు ఉన్నారు.

సీతారాముల రథోత్సవం



రథోత్సవం తిలకిస్తున్న భక్తులు

కడెం: శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని శనివారం రాత్రి కడెంలో సీతా రాముల రథోత్సవం నిర్వహించారు. మండలకేంద్రంలోని రామాలయం నుంచి ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఈ రథోత్సవం తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు.

విద్యార్థులకు సన్మానం

కుంటాల: గురుకులంలో ప్రవేశానికి ఇటీవల నిర్వహించిన ప్రవేశపరీక్ష ఫలితాలు విడుదలవగా మండలంలోని శ్రీ వాసర సరస్వతి శిశుమందిర్ పాఠశాల విద్యార్థులు అవి నాష్ ఐదో ర్యాంకు, లోకేశ్ ఆరో ర్యాంకు సాధించారు. కాగా వీరిని శనివారం పాఠశాలలో సన్మానించి అభినందించారు. ఎంఈవో ముత్యం, ఆనందిత ఫౌండేషన్ చైర్మన్, మోటివేషనల్ స్పీకర్ లక్ష్మణ్, డాక్టర్ అనిల్, కరస్పాండెంట్ గజానంద్, పోషకులు పాల్గొన్నారు.

క్షీర్‌సాగర్‌కు నివాళి

భైంసాటౌన్: పట్టణంలోని బస్టాండ్ ఎదుట అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు శంకర్ చంద్రే ఆధ్వర్యంలో దళిత నాయకుడు క్షీర్‌సాగర్‌కు ఘనంగా నివాళులర్పించారు. క్షీర్‌సాగర్ తన రచనలతో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో అగ్రే ప్రసంజిత్, గౌతమ్ పింగ్లే, సురేష్, విజయ్, శరత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంచవటి వృక్షంలో దేవతల రూపం



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

భైంసారూరల్: మండలంలోని దేగాం గ్రామంలో పురాతన హనుమాన్ ఆలయంలో పంచవటి వృక్షంలో శనివారం గణపతి, నందీశ్వరుడు, గద రూపాలు కనిపించాయి. ఐదు రకాల చెట్లు ఈ పురాతన ఆలయంలో ఉన్నాయి. హనుమాన్ జయంతి కావడంతో దీక్షాపరులు ఆలయానికి వెళ్లారు. ఆ సమయంలో పంచవటివృక్షం కాండం భాగంలో మూడు రూపాలు దర్శనమిచ్చాయి. వెంటనే హనుమాన్ స్వాములు వృక్షం కాండంభాగంలో కనిపించిన ఈ ఆకృతులకు పూజలు చేశారు. భక్తులు సైతం వచ్చి వృక్షం వద్ద పూజలు చేశారు.

పాదపూజ

కుంటాల: మండలంలోని ఓలా శ్రీవాసర సరస్వతి శిశు మందిర్ లో శనివారం పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో ముత్యంకు పూలతో పాదసేవ, హనుమాన్ దీక్షాపరులకు నీళ్లతో కాళ్లు కడిగారు. విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించి, ఇష్టపడి చదువుకోవాలని ఎంఈవో ముత్యం సూచించారు. ప్రిన్సిపాల్ గజానంద్, తదితరులున్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి



సోన్: న్యూబొప్పారం హనుమాన్ ఆలయంలో పడిపూజ చేస్తున్న భక్తులు

జిల్లావ్యాప్తంగా శనివారం హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా ప్రాంతాల్లోని భక్తులు సమీపంలోని ఆలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. పండితులు అభిషేకాలు, హోమాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు జరిపించారు. పలుచోట్ల నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. పలువురు స్వాములు దీక్ష విరమణకు కొండగట్టుకు బయలుదేరారు. వీధుల గుండా హనుమంతుడి చిత్రపటంతో శోభాయాత్ర చేశారు. ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ భైంసాలోని కమలాపూర్ గుట్ట దక్షిణముఖి హనుమాన్ ఆలయం, పులేనగర్ హనుమాన్ ఆలయాల్లో పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఎన్‌టీ కాలనీలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్షాపరులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



భైంసాలోని పులేనగర్ హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్



లోకేశ్వరం : ధర్మోరలో హనుమాన్ శోభాయాత్ర



తానూరులో ఆలయానికి వెళ్తున్న భక్తులు



కుంటాలలో దీక్షాపరుల పొర్లు దండాలు



నిర్మల్ దక్షిణముఖి ఆలయం వద్ద భక్తుల బారులు



నిర్మల్ బాలాజీవాడ ఆలయం వద్ద..



కడెం: పాండ్వపూర్ ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు



లక్ష్మణచాందలో ఆలయం వద్ద అన్నదానం..



ఖానాపూర్‌లోని గాంధీనగర్‌లో..



బాసర బుర్ర గణేశ్ గల్లీ మందిరంలో అన్నదానం చేసిన దాతను సన్మానిస్తున్న సభ్యులు

వనజీవి రామయ్య మృతికి సంతాపం

నిర్మల్‌ఖిల్లా: ప్రకృతి ప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, పర్యావరణ ఉద్యమకారుడు, వనజీవి దరిపల్లి రామయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు అతడి మృతికి జిల్లా కుమ్మర ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున సంతాపం ప్రకటించారు. ఈ మేరకు శనివారం జిల్లా కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటన విడుదల చేశారు. కుమ్మర సామాజిక వర్గంలో జన్మించిన రామయ్య ప్రకృతి పరిరక్షణకు మొక్కలే జీవితంగా కడ వరకు జీవించారని స్మరించుకున్నారు.

కవితా రచన ద్వారా..

జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత, ప్రభుత్వ ఉపాధ్యాయుడు తొడిశెట్టి పరమేశ్వర్ తన కవితారచన ద్వారా వనజీవి రామయ్యకు నివాళులర్పించారు. ఈ మేరకు తాను రాసిన కవితను శనివారం సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు.

కనుల పండువగా శోభాయాత్ర

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని దేవరకోట శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ 68వ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతుండగా శనివారం సాయంత్రం రథోత్సవ శోభాయాత్రను కనుల పండవగా నిర్వహించారు. స్థానిక దేవరకోట నుంచి ధ్యాగావాడ, నగరేశ్వరవాడ, న్యూబస్టాండ్, బుధవార్‌పేట్, గాంధీచౌక్, సోమవార్‌పేట్ మీదుగా రథయాత్ర కొనసాగగా మహిళలు మంగళ హారతులతో తరలివచ్చారు. ఎస్పీ జానకీ షర్మిల ఆదేశాల మేరకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి భూమయ్య, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

అదనంగా ముట్టజెప్పాల్సిందే..!

- పెట్రోల్ డిస్పెన్సర్ స్టాంపింగ్ రెన్యూవల్‌లో చేతివాటం
- విమర్శలకు తావిస్తున్న తూనికలు, కొలతలశాఖ అధికారుల తీరు
- భయపడుతున్న వ్యాపారులు



పట్టణంలో తనిఖీ చేస్తున్న తూనికలు, కొలతల శాఖ సిబ్బంది

భైంసాటౌన్: జిల్లాలో తూనికలు, కొలతలశాఖ అధికారుల తీరు విమర్శలకు తావిస్తోంది. డిపార్ట్‌మెంట్ రుసుంపై రెట్టింపు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లేకుంటే ఏదో ఒక సాకుతో జరిమానాలు విధిస్తున్నట్లు తెలుస్తోంది. స్టాంపింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నా.. సకాలంలో స్టాంపింగ్ చేయడం లేదు. గడువు దాటిన తరువాత వచ్చి ఆలస్య రుసుం వసూలు చేస్తున్నారని.. ఆపై డిపార్ట్‌మెంట్‌కు చెల్లించాల్సిన రుసుంకు సమానంగా అదనంగా, అనధికారికంగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

భైంసా డివిజన్‌లో..

ఇటీవల భైంసా డివిజన్‌లోని తానూరు, భైంసా, కుంటాల మండలాల్లో పలు పెట్రోల్‌బంకుల్లో డిస్పెన్సర్ మెషీన్ల నాజిల్ స్టాంపింగ్ రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఈనెల 11న శుక్రవారం తూనికలు, కొలతలశాఖ జిల్లా అధికారులు వెరిఫికేషన్ కోసం వచ్చినట్లు తెలిసింది. ఒక్కో నాజిల్ రెన్యూవల్‌కు రూ.1500, సీసీ రుసుం రూ.250 కలిపి, రూ.1750 చొప్పున డిపార్ట్‌మెంట్ రుసుం ఉంటుంది. ఒక డిస్పెన్సర్ మెషీన్‌కు డ్యూయల్ నాజిల్స్ రెన్యూవల్ కోసం రూ.3500 చెల్లించాలి. కానీ, ఇంతేమొత్తం సదరు అధికారులకు అదనంగా ముట్టజెప్పనిదే పని చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. అంతేగాక, ఆన్‌లైన్‌లో రుసుం చెల్లించాల్సి ఉండగా.. నగదుగా తీసుకుని కార్యాలయ ఉద్యోగితో ఆన్‌లైన్‌లో చెల్లింపజేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

సకాలంలో చేయక జరిమానాలు..

ఎలక్ట్రానిక్, మ్యానువల్ కాంటాలు, వేబ్రిడ్జిలు, పెట్రోల్ పంపుల్లో డిస్పెన్సరీ మెషీన్లు, ఇలా తూనికలు, కొలతలకు సంబంధించి ఆ శాఖ ఆయా పరికరాలను తనిఖీ చేసి, ఏవైనా లోపాలుంటే సరి చేసి స్టాంపింగ్ వేయాలి. స్టాంపింగ్ వేసిన నాటి నుంచి గడువులోపు మళ్లీ రెన్యూవల్ చేసుకోవాలి. గడువు దాటితే మొదటి మూడు నెలలకు 50శాతం, ఆరు నెలలకు వందశాతం, తొమ్మిది నెలలకు 150శాతం, ఏడాది తర్వాత 200శాతం జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. దీంతో జరిమానాలకు భయపడి చాలామంది గడువు తేదీకి ముందుగానే, స్టాంపింగ్ రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకుంటారు. అయితే, అధికారులు సకాలంలో రెన్యూవల్ చేయకపోవడంతో, జరిమానాలు చెల్లించాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే, లేనిపోని కారణాలతో ఇబ్బందులకు గురిచేస్తారని భయపడుతున్నారు. సకాలంలో రెన్యూవల్ చేయించుకున్నా.. అదనంగా అడిగినంత ఇవ్వకతప్పదని వాపోతున్నారు.

ఉన్నతాధికారులు దృష్టి పెడితే..

జిల్లాలో తూనికలు, కొలతల శాఖ తీరుపై జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరముంది. సకాలంలో స్టాంపింగ్ చేయకపోవడం, చేసినా.. తూతూమంత్రంగా చేస్తుండడంతో వినియోగదారులకు కచ్చితమైన సేవలందడం లేదు. దీంతోపాటు స్టాంపింగ్ పేరిట అక్రమాలపై దృష్టి పెడితే అడ్డుకట్ట పడే అవకాశముంటుందని పలువురు కోరుతున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు..

ఈ విషయమై తూ.కొ.శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ విజయసారథిని 'సాక్షి'ఫోన్‌లో వివరణ కోరగా.. ఈ అంశం తన దృష్టికి రాలేదన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నేటి నుంచి అంబేడ్కర్ జయంతి వారోత్సవాలు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేతలు

నిర్మల్‌చైన్‌గేట్: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల13 నుంచి 25 వరకు నిర్వహించే అంబేడ్కర్ జయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవాల కన్వీనర్ సాప్లీ రమేశ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల13న జిల్లా కేంద్రంతోపాటు మండలాలు, గ్రామాల్లో ద్విచక్రవాహనాల ర్యాలీ, అంబేడ్కర్ విగ్రహాల శుద్ధి, 14న జయంతి సందర్భంగా రాజ్యాంగ పీఠిక సామూహికంగా చదవాలని కోరారు. విద్యార్థులకు రాజ్యాంగం ఆవశ్యకత వివరించాలని సూచించారు. సమావేశంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆడెపు సుధాకర్, దశరథ పోశెట్టి, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, ఆకుల కార్తీక్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కొండాజి శ్రావణ్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత



కడెం : విరాళంతో ఆలయానికి నిర్మించిన ప్రహరీ

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీ లో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధి కోసం కాలనీకే చెందిన పంబాల సంగీత రాజ్‌కుమార్ దంపతులు రూ.3,116 విరాళం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, భీమేశ్వర్, జనార్దన్, సురేందర్ తదితరులు ఉన్నారు.

కడెం: మండలంలోని కొండుకూర్ గ్రామానికి చెందిన పొద్దుటూరి అనసూయ–వెంకట్‌రెడ్డి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు నర్సింహారెడ్డి, శంతన్‌రెడ్డి, వసంత్‌రెడ్డి హనుమాన్ ఆలయ అభివృద్ధికి రూ.2.5 లక్షల విరాళం అందజేశారు. దాతల విరాళంతో ఆలయ కమిటీ సభ్యులు ఆలయానికి ప్రహరీ నిర్మాణం, గేటు ఏర్పాటు చేశారు.

'రాజ్యాంగ రక్షణ బాధ్యత పౌరులదే'



విగ్రహానికి పూలమాల వేస్తున్న శ్రీహరిరావు

సారంగపూర్: రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. మండలంలోని జామ్ గ్రామంలో శనివారం జైబాపు.. జైభీమ్.. జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహించగా ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా అంబేడ్కర్, గాంధీ విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి రాజ్యాంగం గొప్పతనం, దానిని మార్చేందుకు బీజేపీ కుట్రలను గురించి ప్రజలకు వివరించారు. జైబాపు.. జైభీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాదీ, దశరథ రాజేశ్వర్, నవీన్‌రెడ్డి, సలీమ్, లస్మన్న, రవీంద్రనాథ్‌రెడ్డి, వెంకట రమణారెడ్డి, ముత్యంరెడ్డి, సత్యపాల్‌రెడ్డి, సూర్యం, రవికుమార్ ఉన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

సోన్: రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని వాటి ఫలితాల ఆధారంగా పంటలకు ఎరువులు అందించాలని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు అన్నారు. శనివారం మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతునేస్తం భూసార పరీక్ష కేంద్రం, రిత్విజ ఫర్టిలైజర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం భూసార యంత్రం గురించి ఏవో వినోద్‌కుమార్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఈవోలు అశోక్‌కుమార్, ప్రగతి, అంబాజీ, కాంగ్రెస్ నాయకులు గడ్డం స్వామి పెద్ద లక్ష్మణ్, రాంరెడ్డి, రాజనర్సింహారెడ్డి, తోట సాయన్న, రాజేశ్వర్ గజ్జల గంగాధర్,గాజుల రవి కుమార్, అమృత్‌రాజ్, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఈరోజు

అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలు

కుంటాల: హనుమాన్ జయంతి పురస్కరించుకుని ఆదివారం కుంటాల ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆదివారం అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలను నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మల్లయోధులు పాల్గొనాలని కోరారు.

ఎమ్మెల్యే రాక

లోకేశ్వరం: మండలంలోని అబ్దుల్లాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆదివారం ప్రారంభిస్తారని ఐకేపీ ఏపీఎం మల్లేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల సమాఖ్య, గ్రూపు సభ్యులు హాజరవాలని కోరారు.

విద్యుత్ సరఫరా బంద్

లక్ష్మణచాంద: మండలంలోని నర్సాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని నర్సాపూర్, న్యూకంజర్, బోరిగాం, బాబాపూర్, ఒడ్డెపెల్లి గ్రామాల్లో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏఈ మహేశ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విని యోగదారులు సహకరించాలని కోరారు.

ఆలయాల అభివృద్ధికి మరింత కృషి



మన్మద్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రామారావు



కడెం : ఎమ్మెల్యే బొజ్జును సన్మానిస్తున్న నేతలు

లోకేశ్వరం: నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శనివారం మండలంలోని మన్మద్ గ్రామంలో మల్లన్న కల్యాణ మహోత్సవం నిర్వహించగా ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లన్న ఆలయం వరకు సీసీ రోడ్డు, ఆలయ భూమి ఆక్రమణకు గురవకుండా చుట్టూ రక్షణ కంచె ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు రాజేశ్‌బాబు, మండల కన్వీనర్ సాయన్న, పోతన్న, సరస్వతి, ప్రవీణ్, శంకర్‌గౌడ్, పృథ్వీ, రాజారాం, నారాయణ ఉన్నారు.

కడెం: నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండలంలోని మాసాయిపేట్ గ్రామంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా రూ.ఆరు లక్షలతో చేపట్టే ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆలయ చైర్మన్ కొరిపెల్లి దినకర్‌రెడ్డి.. ఎమ్మెల్యేను సన్మానించారు. ఇందులో ఏఎంసీ చైర్మన్ భూషణ్, కాంగ్రెస్ నాయకులు సతీశ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మల్లేశ్, సత్తెన్న, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సత్తెన్న, శ్రీనివాస్, లచ్చన్న, రాజేశ్ తదితరులున్నారు.

అలరించిన కుస్తీ పోటీలు

- తరలివచ్చిన సమీప ప్రాంతాల ప్రజలు
- విజేతలకు బహుమతుల ప్రదానం



పోటీలో తలపడుతున్న మల్లయోధులు

ముధోల్: మండల కేంద్రంలోని జలశంకర ఆలయ ప్రాంగణంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కుస్తీపోటీలను నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురసస్కరించుకొని ప్రతి సంవత్సరం కుస్తీ పోటీలు నిర్వహించడం ఆనవాయితీ అని గ్రామకమిటీ సభ్యులు తెలిపారు. ఈ పోటీలకు నియోజకవర్గంలోని మండలాలతోపాటు మహారాష్ట్ర ప్రాంతం నుంచి మల్లయోధులు తరలివచ్చి పోటీల్లో పాల్గొన్నారు. పోటీలను తిలకించేందుకు ప్రజలు తరలివచ్చారు. విజేతకు రూ.10వేలతోపాటు వెండి కడియం, ద్వితీయ బహుమతిగా రూ.5వేలను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సీఐ మల్లేశ్, ఎస్సై సంజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అగ్ని ప్రమాద బాధితులకు అండ



సాయం అందిస్తున్న గ్రామస్తులు

కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించడంతో వేల్పూర్ రాకేశ్, రంజిత్, రాజశేఖర్ కు చెందిన వడ్రంగి షెడ్లు దగ్ధమైన విషయం తెలిసిందే. గ్రామస్తులు, నిర్మల్ మిత్ర బృందం, యువ చైతన్య యూత్ సభ్యులు రూ.75వేలను విరాళంగా సేకరించి బాధితులకు శనివారం అందించి మానవత్వం చాటారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఐకేరెడ్డి పీఏ నాలం శ్రీనివాస్, ఏఈవో అశోక్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, కట్ట రవి, గాజుల రామేశ్వర్, గాజుల దేవిదాస్, కూస శంకర్, లతీఫ్, షేక్ హుస్సేన్, సాయికుమార్, అమృత్, గజేందర్, నర్సయ్య, విజయ్, హరీశ్, విజయ్, అక్షయ్ పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లు త్వరగా కేటాయించాలి

భైంసాటౌన్: పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులకు త్వరగా కేటాయించాలని డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో సమావేశమై మాట్లాడారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడంపై మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారులు అద్దె ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు పనులు పూర్తి చేసి ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) నాయకుడు జె.రాజు, సత్యనారాయణ వకీల్, రాంచందర్, నయీం, ఇర్ఫాన్, మహేశ్ పాల్గొన్నారు.